తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
02 ఫిబ్రవరి 2026
పేజీలు : 8



Follow :

# భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

○బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన
○సిఎం దిష్టి బొమ్మ దగ్ధం

వార్తా లోపలి పేజీలో







## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరిక..

### రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఆర్యవైశ్య భవన్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా 60వ డివిజన్‌కు చెందిన మోతుపాటి స్వప్న ఆనంద్, 17వ డివిజన్‌కు చెందిన పొలవేణి రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతనంగా చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జెఎస్ఓ గా ఎంపికైన ఈశ్వర్



**రామగిరి జనంసాక్షి:** ఆదివారం కొత్తగూడెంలో జరిగిన సింగరేణి ఇంటర్నల్ జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరిచి పోస్టుకు ఎంపికైన రత్నాపూర్ గ్రామానికి చెందిన ఈశ్వరచంద్ర సాయి, ప్రస్తుతం మంద మర్రి రీజినల్ కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్ లో అసిస్టెంట్ కెమిస్ట్ గా పని చేస్తున్నారు. ఈయన ఎంపిక పట్ల స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, మిత్రులు భోగి సతీష్, బొంగరాల రవి హర్షం వెలిబుచ్చారు.

## నిరంతర అభివృద్ధి మా లక్ష్యం

○ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి
○14 కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 01(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణ నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని రెండు సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని 15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగు తున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును ఎనిమిది కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని ఐబి పాత భవనాన్ని కూల్చివేసి



మిగతా 7లో

## గ్రామ సమస్యలను పరిష్కరించండి

### మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన రాజాపూర్ సర్పంచ్

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని రాజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఆదివారం రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఓసీపీ?2 విస్తరణలో భాగంగా రాజాపూర్ గ్రామాన్ని సేకరిస్తున్న విషయం, ఎస్సారెస్పీ కెనాల్‌కు ఆనుకుని ఉన్న సుమారు 50కి పైగా ఇండ్లకు అధికారులు పర్మనెంట్ నెంబర్లు కేటాయించినప్పటికీ, కలెక్టర్ విడుదల చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ లిస్ట్‌లో వారి పేర్లు రాలేదని, వాటిని లిస్ట్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అలాగే సింగరేణి సంస్థ 414 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రయత్నిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఆ భూమిని ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టిన తరువాతనే సేకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో అర్హులైన వారికి సింగరేణి అధికారులు పర్మనెంట్ నెంబర్లు కేటాయించ కుండా టెంపరరీ నెంబర్లు మాత్రమే వేసారని, అటు వంటి ఇండ్లకు పర్మనెంట్ నెంబర్లు కేటాయిం చేలా చర్యలు తీసుకోవాలని



కోరారు. అంతే కాకుండా నేషనల్ హైవే పనుల్లో భాగంగా భూములు కోల్పోయిన పలువురు గ్రామ రైతు లకు బావులు, భూములకు ఇప్పటికీ పరిహారం అందలేదని, వారికి తక్షణమే పరిహారం అందే లా చూడాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫోన్ చేసి, రాజాపూర్ గ్రామ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని సూచించినట్లు సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి?కొమురయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుల్లెల సుమన్, కలవేనా అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ దిష్టిబొమ్మ దగ్ధం చేయకుండా అడ్డుకున్న పోలీసులు

**మంథని, (జనంసాక్షి) :**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలో భాగంగానే సిట్ నోటీసులు జారీ చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఆదివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుండి బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ద్విచక్ర (బైక్) వాహనాలతో ర్యాలీని ప్రారంభించి పురవీధుల గుండా "కాంగ్రెస్ ప్రభుత్వానికి" వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ.. పెద్దపల్లి – మంథని ప్రధాన రహదారి పై కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వరకు చేరుకుని అక్కడి నుండి తిరిగి పోలీసు స్టేషన్ దారి గుండా కమాన్ పూర్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీతో చేరుకున్నారు.



అనంతరం "కాంగ్రెస్ సర్కార్" దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు కొందరు తీసుక వస్తుండగా అక్కడే బందోబస్తుగా ఉన్న ఎస్ఐ కొట్టె ప్రసాద్ తో పాటు పోలీసులు హుటాహుటిన బీఆర్ఎస్ శ్రేణుల వద్దకు చేరుకుని అడ్డుకున్నారు. "దిష్టి బొమ్మ" ను తగాల బెట్టవద్దని పోలీసులు వారించారు. ఈ నేపథ్యంలో ఒక వైపు పోలీసులు మరోవైపు బీఆర్ఎస్ శ్రేణుల మధ్య "దిష్టి బొమ్మ" ను లాక్కొనేందుకు పోటా పోటీ పడ్డారు. కొద్దీసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకుంది. ఎట్టకేలకు "కాంగ్రెస్ సర్కార్" దిష్టి బొమ్మను పోలీసులు లాక్కొని అక్కడి నుండి పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, నాయకులు పల్లె నారాయణ, వరాల ఎల్లయ్య, పులిపాక రాయలింగు, మేకల ఎల్లయ్య, చొప్పరి తిరుపతి, కోయడ కుమార్ యాదవ్, జాబ్ శ్రీనివాస్, భూపెల్లి మల్లేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎంఐఎం పార్టీ అధ్యక్షుని చేయూత



**బోధన్, ఫిబ్రవరి 1 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని 18వ వార్డు అంబేద్కర్ కాలనీలో ఆదివారం ఒకరి నివాస గృహం పూజలో భాగంగా వెలిగించిన దీపం కారణంగా దద్ధమైంది. దీంతో ఇల్లు పూర్తిగా కాలిపోగా ఇంట్లోని వంట సామాగ్రితో పాటు ఒంటిపై వేసుకునే దుస్తులు కూడా దగ్ధమై సదరు కుటుంబం నిరాశ్రయంగా మారింది. పరిస్థితి గుర్తించిన ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాస్ అలీ సదరు కుటుంబాన్ని పరామర్శించి వారికి నెలకు సరిపడా వంట సామాగ్రితో పాటు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సదరు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జాప్యం లేకుండా వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదరు కుటుంబీకులు మీర్ ఇలియాస్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకులకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయం

### కేసీఆర్ పాలన యావత్తూ తెలంగాణ సమాజం కోరుకుంటుంది

### మాజీ మంత్రి ఈశ్వర్.. మాజీ ఎమ్మెల్యే చందర్



**గోదావరిఖని, జనంసాక్షి :**మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెసు ఓటమి భయం పట్టుకున్న దని, ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మ స్థైర్యం దెబ్బతీసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ..రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని..కేసీఆర్ పాలన యావత్తూ తెలంగాణ సమాజం కోరుకుంటున్నారనీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్అన్నారు. అదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టిబిజికెఎస్ కార్యాలయం లో కరక సూజాత శ్రీనివాస్, గుండా కిషన్, జనగామ సదన్ కుమార్ బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. మాజీ మంత్రి ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రాన్నిపదేండ్ల పాటు అద్భుతంగా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్కు సిట్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని మండిపడ్డారు. యావత్ తెలంగాణ సమాజానికి మార్గదర్శకుడిగా కేసీఆర్ ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల హామిలను నేరవేర్చకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మె?సం చేసిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బాకి కార్డులను ప్రచారంకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు చూపించి ప్రజలు నీలదీయాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కేసీఆర్ హాయంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ పాలనలో జరుగుతున్న విధ్వంసం ప్రజలకు వివరించాలన్నారు. గెలుపే లక్ష్యంగా బీ.ఆర్.ఎస్ అభ్యర్థులు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, పర్లపల్లి రవి, మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానల్లో నేత్ర దానం మిన్న

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన తీకుట్ల లక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా నేత్ర దానం చేశారు. వారి సంస్మరణ సభ ఆదివారం వారి స్వగృహం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య గౌడ్ అన్ని దానల్లోకి నేత్ర దానం మిన్న అని, నేత్ర దాత కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కమన్పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శినల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ జిల్లా సలహాదారు దేవి లక్ష్మినర్సయ్య, జాయింట్ సెక్రటరీ సురేష్ లు అవయవ దానం చేయడం వలన మనం మరణించి జీవించడం జరుగుతుంది అని స్ఫూర్తి దాయక నిర్ణయం తీసుకున్న కుటుంబ సభ్యులకు అభినందన సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సంస్మరణ సభలో లక్ష్మినారాయణ, కుక్క చంద్రమౌళి, మల్యాల తిరుపతి, మట్ట శంకర్, ఘనంగా నివాళులు అర్పించారు.నేత్రదాత కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు , నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్. వాసు, అనంతరాములు, కవిత, గంగ్ర వెంకటరమణ తదితరులు అభినందించారు.




# దశాబ్దాల నాటి కల నెరవేరుతున్న వేళ



**చిగురుమామిడి ఫిబ్రవరి1 (జనంసాక్షి):**మండలంలోని ఉల్లంపల్లి గ్రామం నుండి సుందరగిరి వరకు చాలా కాలంగా ప్రజలను ఇబ్బంది పెట్టిన రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారంలో పనులు ప్రారంభించేందుకు సిద్ధమవడంతో గ్రామస్తులు సంతోషం వెల్లువిరుస్తుంది.తారు రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కాబోతుండటం,అందులో భాగంగా థార్ రోడ్డుకి కావాల్సిన మెటీరియల్ ని సుందరగిరికి ఉల్లంపల్లికి మధ్యలో నిల్వ చేస్తూ,పనులు ప్రారంభించటంతో గ్రామ ప్రజలు అవధులు లేని సంతోషంను వ్యక్తం చేస్తున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ మార్గంలో రోడ్డు ఏర్పాటు కాకపోవడం వల్ల వర్షాకాలంలో తీవ్రమైన బురద,వేసవిలో దుమ్ము ధూళి కారణంగా విద్యార్థులు,రైతులు, ఉద్యోగులు, మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని గ్రామ సర్పంచ్ అలవాల శంకర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేని శివకుమార్, ప్రముఖ సామాజిక సేవకుడు సుదగాని శ్రీనివాస్ గౌడ్ లు తెలిపారు.అత్యవసర వైద్య అవసరాల సమయంలో అంబులెన్స్‌లు కూడా ఈ మార్గంలో చేరలేకపోయాయని,రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించడంలో తీవ్రమైన కష్టాలుఅనుభవిస్తున్నారని గుర్తు చేశారు.ప్రజల ఇబ్బందుల్ని అర్థం చేసుకుని,ఉల్లంపల్లి?సుందరగిరి తారు రోడ్డు నిర్మాణానికి ఆమోదం ఇచ్చి పనులను ప్రారంభించేందుకు చొరవ చూపిన రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కు గ్రామ సర్పంచ్ అలువాల శంకర్, గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామాభివృద్ధితో పాటు,విద్య, వైద్యం, వ్యవసాయం ,వ్యాపార రంగాలలో మరింత ప్రోత్సాహం లభించనుంది.ఇది ఉల్లంపల్లి గ్రామ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేణి శివకుమార్,యువప్రతిభ యూత్ అధ్యక్షులు,సామాజిక సేవకులు సుదగోని శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజల బలమైన కోరిక అయిన ఈ రోడ్డు నిర్మాణం కోసం గ్రామస్తులం అనేకసార్లు ఎన్ని పోరాటాలు చేసిన పూర్తిస్థాయిలో రోడ్డు ఏర్పాటు కాకపోవడం జరిగిందని,దశబ్దాల కాలం తరువాత ఇచ్చిన మాట ప్రకారం మంత్రి రోడ్డు కోసం ప్రత్యేక చొరవ చూపినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ తారు రోడ్డు ఏర్పాటు ప్రజలకు, విద్యార్థులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుందని గ్రామస్తులు ఆశాభావంతో అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ కానవేణి జితేందర్,వార్డు సభ్యులు కొత్త మధు,కానవేణి మల్లయ్య,సుధగోని దినేష్,నాంపల్లి తిరుపతి, కానవేణి ఓదయ్య ,చీమూర్తి నర్సయ్య, సుదగోని రామచంద్రం,కొండ జగన్, ఇట్టబోయిన,కొలిపాక భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు



### నిరసన కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి, (జనంసాక్షి) :** తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ సీఎం కేసీఆర్‌ను ఈ సమాజం, ప్రజల ముందు చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాజకీయ కక్ష సాధింపు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అక్రమంగా సిట్ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలో బాగంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి ఎక్స్ రోడ్ నుండి సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం తెలంగాణ చౌరస్తాలో ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఆనాడు సోనియాగాంధీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలిపిన గొప్పనాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆంధ్రావాళ్లకు తొత్తుగా మారి సంచులు మోసే రేవంత్‌రెడ్డి తెలంగాణ పోరాట పటిమ, ఉద్యమం గురించి తెలియని మూర్ఖుడు అని అన్నారు. ఓటుకు నోటు కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా రేవంత్‌రెడ్డి దొరికిన విషయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు గమనించారని ఆయన గుర్తు చేశారు. కుట్రలు కుతంత్రాలతో కేసీఆర్‌ను సమాజం ముందు చిన్నగా చూపించాలనే ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఏదో ఒక నింద మోపి దాని మీద బతుకాలనే నీచ ఆలోచనకు యావత్ తెలంగాణ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని అర్థం చేసుకుంటున్నారని, నేటి యువ ఓటర్లకు కాంగ్రెస్ నీతిని రేవంత్‌రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. పదేళ్లలో ఈ రాష్ట్రాన్ని సమాజాన్ని అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్‌ను చిల్లర నోటీసులు ఇచ్చి ఫోన్ ట్యాంపింగ్ పేరుతో బదనాం చేస్తున్నారని, ఫోన్ ట్యాంపింగ్ ఎవరు చేస్తారో దానికి సంబంధించిన విధివిధానాలు రాజ్యాంగంలో రాసి ఉన్నా కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనీతిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ముందు వరుసలో ఉండాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై నిరసన తెలుపడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు అని, ఈ విషయంలో పోలీసులు అత్యుత్సాహం చూపించవద్దని ఆయన హితవు పలికారు.

## కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా బి ఆర్ ఎస్ ధర్నా

**కథలాపూర్, ఫిబ్రవరి 1(జనం సాక్షి)**వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ గారిని సీట్ అధికారులు విచారణ పేరుతో నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ కదిలింది గులాబీ దండు భగ్గుమన్న కథలాపూర్ మండల కేంద్రంలో మరియు భూషణరావుపేట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులకు బిఆర్ ఎస్ పార్టీ నాయకులకు మాజీ సర్పంచ్లకు మాజీ ఎంపిటిసి లకు పిఎసి ఎస్ చైర్మన్ లకు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు డైరెక్టర్లకు పార్టీ సీనియర్ నాయకులకు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాల కెసిఆర్ పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరిస్తూ.. సదా మీ సేవలో మీ దశ గౌడ్ ముంజ కథలాపూర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ సమాజం కోసం. అధికారంలో ఉన్న ..ప్రతిపక్షంలో ఉన్న. గులాబీ జెండా ఎప్పుడు ప్రజల పక్షమే జై తెలంగాణ జై జై తెలంగాణ



ఈ కార్యక్రమం లో సర్పంచి లు నాగం భూమయ్య, బద్ధం మహేందర్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ నాయకులు గడ్డం భూమారెడ్డి, మామిడిపెల్లి రవి, దేవేందర్ రెడ్డి, సాగర్ రావు, మాజీ సర్పంచి శేఖర్, ఏ జి బి మహేందర్, దులూరు శేఖర్, సంతు రెడ్డి, కొత్తపెల్లి శ్రీను, కడింగం శేఖర్, జావీడి సంతు, పలువురు మండల బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాలుగోన్నారు.

# కెసిఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటు



**సదా శివనగర్ ఫిబ్రవరి 1 (జనం సాక్షి)** తెలంగాణ జాతిపిత రాత్రి పగలు కష్టపడి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిన మహా నాయకుడు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటు అని ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం సదాశివ నగర్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 18 గంటలు కష్టపడి తెలంగాణ రాష్ట్రం తేవడమే కాదు అన్ని రంగాల్లో దేశంలోనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడం కేసీఆర్ చేసిన నేరమా అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి కోసం రైతులకు 24 గంటల విద్యుత్తు రైతు బంధు రైతు బీమా లాంటి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశంలోనే వ్యవసాయ రంగాన్ని ప్రథమ స్థానం సాధించడం కేసిఆర్ చేసిన ద్రోహమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం తపించిన మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. అలాంటి నాయకునికి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమైక్య వాదుల తొత్తుగా మారి మరోసారి తెలంగాణను ద్రోహం చేయడానికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలోనే భాగంగా సీట్ నోటీసులు అన్నారు. ఇచ్చినామీలు అమలు చేయలేక పార్టీలో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకునే దమ్ము లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్ కు నోటీసులు ఇచ్చి పబ్బం కలుపుకోవాలని చూస్తున్నాడని ఆయన అన్నారు. కేసీఆర్ కు ఏం జరిగినా రేవంత్ రెడ్డి బాధ్యత వహించవలసి వస్తుందని మరోసారి తెలంగాణను అగ్నిగుండంగా మార్చే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్, సొసైటీ మాజీ చైర్మన్ కమలాకర్ రావు, మండల మాజీ అధ్యక్షుడు గడీల భాస్కర్, అడ్లూరు ఎల్లారెడ్డి భూంపల్లి ధర్మారావుపేట్ సర్పంచులు నర్సింలు, శ్రీనివాస్ ,ఉమర్ మండల పార్టీ కార్యదర్శి నాగ గౌడ్ ,కోతి బాల్రెడ్డి ,కుమ్మరి లింగం, దొడ్ల రవి వెంకట్రావు ,దత్తు రావు, కిసాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చిప్పలపల్లి లోఉచిత క్యాంపుకు భారీ స్పందన ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించిన డాక్టర్ వి మలాకర్ రెడ్డి





**ముస్తాబాద్ ఫిబ్రవరి 1 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో ఉచిత జీర్ణవ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్లినిక్ ను గ్రామ సర్పంచ్ మాచేట్టి లక్ష్మణ్, గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని ఒక సంకల్పంతో ఉచిత క్యాంపు నిర్వహించారు. కిమ్స్ ఫౌండేషన్ మరియు టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 37 ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సిల్ స్టీరింగ్ మొబైల్ క్లినిక్ నిర్వహించడం జరిగింది. చిప్పలపల్లి గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. వీరికి డాక్టర్ ఈ విమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని ఉప్పు, కారం ఛాయలు , మద్యం, స్మోకింగ్ పంబాకు గుట్కా, చెడు పదార్థాలను వినియోగించుకోవద్దు దానివల్ల శరీరం పూర్తిగా ప్రమాదం జరిగే అవకాశాలు ఉంటాయి వయసు దగ్గర పడకొద్దీ కొద్ది కొద్దిగా మనకు ఏర్పడుతుంది. ఇప్పటినుండి కొన్నిటికి మనం దూరం ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం ఇలాంటి దూరం పెట్టాలి అన్నారు. ఎం బి బి ఎస్, డి ఎం బి ( జనరల్ సర్జరీ), డి ఎన్ బి ( సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ), జి ఐ అంకలాజిస్ట్, అడ్వాన్సుడ్ లాక రోస్కోపిక్, భార్యా ట్రిక్, లివర్ ట్రాన్స్ పోర్ట్ సర్జన్. డాక్టర్ కె.వి దినేష్ రెడ్డి ఎం బి బి ఎస్ ఎం ఎస్ (జనరల్ సర్జన్ ). డాక్టర్ గౌరం షాప్. ఎంబీబీఎస్ (.గాంధీ ) పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గణేష్ వివిధ గ్రామాల నుండి అయో సంఖ్యల వచ్చి ఉచిత పరీక్షలు నిర్వహించుకున్నారు. మాజీ సర్పంచ్ జ్యోతి ఎల్లం, నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గం ఉపసర్పంచ్ శ్రీనివాస్ , వార్డు సభ్యులు చెందిన అంజయ్య పంచాయతీ కార్యదర్శి, కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది సభ్యులు, వాలంటీర్, తరులు పాల్గొన్నారు

# జనస్వామ్య దరహాస పుష్పం ఓటు తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 (జనం సాక్షి)**తెరవే ఆధ్వర్యంలో ఓటు అంశంపై నిర్వహించిన ఎన్నిల ముచ్చట్లుదేశ కీర్తి మణిదీపం ఓటు ప్రజాస్వామ్య పునాది ఓటు దేశ కీర్తి మణిదీపం ప్రజాస్వామ్య పునాదికి ఓటే కీలకమని ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన వరమని ఓటు హక్కును వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అనితెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు.ఆదివారం కామారెడ్డి లోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ భవనం లో తెరవే ఆధ్వర్యంలో నెలనెలా పున్నమి రోజు నిర్వహించే వినూత్న కార్యక్రమంఎన్నిల ముచ్చట్లు కార్యక్రమంలో ఈనెల ఓటు అనే అంశంపై నిర్వహించారు ఈ సందర్భంగా గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ సామాన్యుడి ఆయుధం రాజ్యాంగ వజ్రాయుధం విలువల రక్షణ బంధం జన పరిరక్షణ సూత్రం ఓటు ఎదురులేని శక్తి అని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పై అవగాహన కలిగే ఉండాలన్నారు.ఎన్నిల ముచ్చట్లు కార్యక్రమం కవితలు రాసే వారికి ఒక శిక్షణ కార్యక్రమంగాఉపయోగపడుతుందని యువ కవులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నెలనెలా నిర్వహిస్తామని యువకులు ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓటు అంశంపై పలువురు కవులు తమ తమ కవితలను వినిపించారు ఎన్నిల ముచ్చట్లు ప్రధాన సమన్వయకర్త ఎన్ని శెట్టి గంగా ప్రసాద్, మాట్లాడుతూ ఎంతోమందిని ఈ కార్యక్రమం ఆకట్టుకుంటున్నదని కవులు దీనిని ఉపయోగించుకోవాలన్నారు. అని తెలిపారు.

# హనుమాన్ దేవాలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 1 (జనం సాక్షి)**సిరిసిల్లలోని బి వై నగర్ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జనపాల శంకరయ్య వెంగళ లక్ష్మణ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల సాహితీ సమితి కార్యదర్శి కోడం నారాయణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనపాల శంకరయ్య, వెంగళ లక్ష్మణ్ లు మాట్లాడుతూ కోడం నారాయణ సీనియర్ సిటిజన్స్ లో అనేక సేవలు అందించడమే కాకుండా గీత ప్రచార సేవా సమితి లోను ఆధ్యాత్మిక బోధనలు అందించారన్నారు. ఆయన 83వ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జనపాల శంకరయ్య, అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య, ఉపాధ్యక్షులు మూతిలాల్, లతా, అహంకారపు కృష్ణ హరి, వేముల బక్కయ్య, సీనియర్ సిటిజన్ సభ్యులు కవులు రచయితలు సుమారు వందమంది పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పోస్ట్ ఆవిష్కరించిన ఎస్సై గణేష్

**ముస్తాబాద్ ఫిబ్రవరి 1 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పోస్టర్ ను విడుదల చేసిన ఎస్సై గణేష్ ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి పోస్టర్‌ను ముస్తాబాద్ ఎస్సై గణేశ్ విడుదల చేసారు.ఆదివారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముస్తాబాద్ ఎస్సై గణేశ్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే.సమాజంలోమార్పుసాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 ×లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారుఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ మేనేజర్ అనిల్ కుమార్ ,ఎగ్జిక్యూట్ లు చింతాకుల ప్రశాంత్, కొమ్ము వెంకటేశ్, ఉమేష్ డి ఓ చెవుల , అదే కిషన్ ఎస్ ఓ నర్సింలు , ఐలాపోరం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## సిట్ నోటీసును వ్యతిరేకిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**ముస్తాబాద్ ఫిబ్రవరి 1( జనం సాక్షి)**మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ గారి పై కక్ష సాధింపు చర్యతోనే సిట్ నోటీసులు ఇచ్చిందని ఆరోపిస్తూ ముస్తా బాద్ మండలం లోని వివిధ గ్రామాలలో గ్రామం లో బీఆర్ఎస్ నాయ కులు ఆందోళన చేపట్టారుప్ర భుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపులకు పాల్పడుతోందని అందులో భాగంగానే హరీష్ రావు, కేటీఆర్‌కు, కేసీఆర్‌కు ఫోన్ టాపింగ్ కేసులో సీట్ నోటీసులు పంపిస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు, పట్టణ అధ్యక్షులు మాజీ సర్పంచి నల్ల రావు, శీలం స్వామి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**తంగళ్ళపల్లి ఫిబ్రవరి 01(జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తంగళ్ళపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పై అక్రమ కేసులు బనాయిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందులకు గుర్చేస్తుందని పేర్కొన్నారు. లొట్ట పీస్ అయినటువంటి ఫోన్ టాపింగ్ కేసును సాకుగా చూపిస్తూ మున్సిపల్ ఎన్నికల ముందు పార్టీ నాయకులను ఒక్కో రోజు విచారణ పేరు మీద సంతోష్ రావు, కేటీఆర్, అలాగే మాజీ సీఎం కేసీఆర్ ను విచారణకు పిలుస్తున్నారని అన్నారు. దీనిని బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖండిస్తూ తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని అన్నారు. వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని మళ్లీ పునరావృతం అయితే ప్రజలే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఎగుర్ల కనకరాజు, వెంగళ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**తంగళ్ళపల్లి ఫిబ్రవరి 01(జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన అందిస్తున్న తరుణంలో గత ప్రభుత్వంలో అభివృద్ధి పేరున చేసిన దోపిడీని,అరాచకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగడుతుందని అన్నారు. అవినీతిని వెలికి తీసేందుకు ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసి దోపిడీలకు పాల్పడిన వారికి నోటీసులు ఇచ్చింది. దీనిని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులుదిష్టిబొమ్మలు దగ్ధం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అలాగే మండలంలోని సారంపల్లి గ్రామంలో కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాలుగా వ్యవహరిస్తూ అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకులపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దీనిపై వెంటనే పోలీసులు తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మళ్లీ ఇలాంటి పునరావృతం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసంగం గౌడ్, డైరెక్టర్లు పరుశరాములు, బాలు, శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం

## సిట్ విచారణకు భయమెందుకు.. హమీద్



**గంభీరావుపేట ఫిబ్రవరి01(జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరో పేట మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో కెసిఆర్ కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం చేశారు, హమీద్ మాట్లాడుసీట్ విచారణకు భయం ఎందుకని అవినీతి చేసినట్లయితే భయపడాలి కానీ సీట్ విచారణ చేస్తామంటే ఎందుకు భయపడుతున్నారని అవినీతి చేయకపోతే నిర్దోషిగా మిగిలిపో తారని దానికి భయం ఎందుకని తెలిపారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హమీద్ వివిధ గ్రామా శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ నెంబర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బర్దిపూర్ కమాన్ వద్ద ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



**బోధన్, ఫిబ్రవరి 1 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం బర్దిపూర్ కమాన్ వద్ద బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ఆదేశాల మేరకు ఆదివారం బోధన్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో కేసీఆర్ గారికి సిట్ అధికారులు విచారణ కొరకు నోటీసులు ఇవ్వడంతో ఇలాంటి తప్పుడు కార్యక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు తోట శ్రీనివాస్, బోధన్ మండల యూత్ అధ్యక్షులు గణేష్ పటేల్, రాజు, శివ పటేల్, రాములు, మారుతి పటేల్, కమలాకర్ రెడ్డి, మేడి గంగాధర్, లక్ష్మణ్, హనుమంతు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దూలూరుకి చెందిన సౌత్ ఇండియా బాడీ బిల్డర్ గా మిట్టపల్లి అభిరామ్



**కథలాపూర్, ఫిబ్రవరి 1(జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని దులూరు గ్రామానికి చెందిన సౌత్ ఇండియా బాడీ బిల్డర్ కాంపిటీషన్ పోటీలు హైదరాబాదులో జరగగా సెలెక్టెడ్ అయిన తర్వాత తమిళనాడులో జరిగినటువంటి పోటీలో పాల్గొని 55 కేజీ కేటగిరి సిక్స్ ర్యాంకు సాధించడం జరిగింది అందులో భాగంగా ఈరోజు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం భూమా రెడ్డి నాగం భూమయ్య, పలువురు నాయకులు అభిరామ్ కి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను సిట్ విచారణకు పిలవడం దురదృష్టకరం



**చొప్పదండి, ఫిబ్రవరి 1 (జనం సాక్షి):** సిట్ విచారణ పేరుతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముట్టుకుంటే రాష్ట్రంలో అగ్గి రాస్తుందని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం చొప్పదండి మండలంలోని కొలిమికుంట రాష్ట్ర రహదారిపై సుమారు 1000 మందితో బైక్ ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకేర శంకర్ మాట్లాడుతూ సిట్ విచారణ పేరుతో చావు నోట్లోకి పోయి తెలంగాణ తెచ్చిన కెసిఆర్ ను సిట్ విచారణకు పిలవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఎక్కడ నివాసం ఉంటాడు పోలీస్ యంత్రాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వ దద్దమ్మలకు తెలవదా అని మండిపడ్డారు. గోడలకు నోటీసులు అంటించి విచారణకు పిలవడం అవమానకరంగా భావిస్తున్నామని అన్నారు. సిట్ విచారణకు నిరసిస్తూ నియోజకవర్గంలో బైక్ ర్యాలీలు ధర్నాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణ సాధించి కెసిఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రాన్ని నడిపించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని కొనియాడారు. ఈ రెండున్నర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు అబద్ధాలు అవమానాలు లొట్ట పీసు కేసులు పెడుతూ కేసీఆర్ను అవమానపరుస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు నెరవేర్చక అసమర్థత పాలన చేస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో తుగ్లక్ తుపాకి రాముని పాలన నడుస్తుందని ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై శ్రద్ధ పెట్టి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ను అవమానపరిచే విధంగా చూస్తే టిఆర్ఎస్ సైనికులు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్,మాజీ జెడ్పిటిసిలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల సౌజన్య -వినయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆర్యలు చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి ,మాజీ సింగల్ విండో చైర్మన్ మునుపాల తిరుపతిరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి ,సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్లు మాదూరి శ్రీనివాస్ ,కొత్తూరి మహేష్ , పార్టీ నాయకులు గాండ్ల లక్ష్మణ్, వెల్మ నాగిరెడ్డి, జహీర్ ,పెద్దెల్లి అనిల్, మండల వన్ ,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భవానీపేట గ్రామంలో :ఉచిత పశు వైద్య శిబిరం



**బోధన్, ఫిబ్రవరి 1 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం భవానీపేట గ్రామంలో ఓ.వి.నర్సింహారావు పశు వైద్య కళాశాల కోరుట్ల, పశువైద్య పశుసంవర్ధక శాఖ తెలంగాణ, లయన్స్ 320ఆ , ఒఆ భవాని ఆదర్శ మరియు ఒఆ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో ప్రత్యేక కళాశాల వైద్య బృందం ద్వారా గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వివిధ వైద్య నిపుణుల సమక్షంలో అనేక రకాల జబ్బులను ఆరోగ్య సమస్యలను చర్మ వ్యాధి పరీక్షలు 6, పేడ పరీక్షలు 22 లను పరీక్షించారు. గర్భకోశ నిపుణుల సమక్షంలో తొలి దశ గర్భ చూడి నిర్ధారణను కూడా అల్ట్రా సౌండ్ స్కానర్ ద్వారా 26 నిర్ధారణ చేయడం జరిగింది. ఆవులు, గేదెలకు, ఆవు దూడలకు, గేదె దూడలకు, గొర్రెల, మేకలకు నట్టల నివారణ మందులను త్రాగించారు. పశు పోషకులకు పశు పోషణ మరియు శుభ్రత మరియు పశువుల నుండి మనుషులకు మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధుల గురించి పశుగ్రాసాల గురించి పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు అవగాహన కలిగించారు. పశుపోషకులకు మినరల్ మిక్చర్ , కాల్షియం అందించారు. పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం కోరుట్ల డిన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ డా.ఎం .ఉదయ్ కుమార్, కళాశాల కోరుట్ల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కే సుష్మ, నిజామాబాద్ జిల్లా పశు వైద్య మరియు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గంగాధరయ్య, సహాయ సంచాలకులు డాక్టర్ రోహిత్ రెడ్డి, డాక్టర్ బసవరెడ్డి, రీజనల్ చైర్మన్ పావులూరి వెంకటేశ్వరావు, డా రవి, డా విశాల్, డా శ్రీకాంత్, డా సురేష్, గ్రామ సర్పంచ్ పరుచూరి నాగేంద్ర వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ఉచితంగా మందులను అందించారు.

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

## కెసిఆర్ పై సీట్ విచారణ కక్ష సాధింపే

## మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్

**గంభీరావుపేట జనవరి 31 (జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండలంలో కెసిఆర్ పై సీట్ విచారణ దుర్మార్గపు చర్యని ఆదివారం రోజు మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి రోడ్డుపై బైఠాయించినిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ సాధకుడు కెసిఆర్ పై సీట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం ముమ్మాటికీ కక్ష సాధింపు చర్యని ఇది ప్రజా పాలన కాదని ప్రతీకరణ పాలన కు నిదర్శనమని బి ఆర్ఎస్ నాయకులను వివిధ కేసులపేరుతో వేధించడం ద్వారా రాజకీయ లబ్ధి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నాయి ఫోన్ టాపింగ్ కేసుల పేరుతో ఇప్పటికే కేటీఆర్ హరీష్ రావు సంతోష్ రావులను విచారించిన తర్వాత ఇప్పుడు కేసీఆర్ పైన చిట్ విచారణ పూనుకోవడం దుర్మార్గము మండిపడ్డారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వేణి వెంకట యాదవ్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు సీనియర్ నాయకులు పాల్గొన్నారు



# కేసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం అక్రమం

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్

**కమ్మరపల్లి ఫిబ్రవరి 01(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం అక్రమమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ మంత్రివర్యులు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని 14 గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ దిష్టిబొమ్మల దగ్నం చేయడం జరిగిందని రేగుంట దేవేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేయడంలో విఫలమై ప్రతిపక్షాలపై రాజకీయ వేదిపులు చేస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు.సిట్ నోటీసులకో కేసులకు భయపడేది లేదని ప్రజల కోసం నిరంతరం పనిచేసే పార్టీ బి ఆర్ ఎస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తపెల్లి అశోక్, మాజీ సర్పంచ్ గడ్డం స్వామి మాజీ ఎంపిటిసి మైలారం సుధాకర్,నాయకులు హైమద్ హుస్సేన్, పాల్గొన్నారు.



# తప్పు చేయనప్పుడు భయమెందుకు టిఆర్ఎస్ నాయకులకు



◆ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేసీఆర్ కూతురే బహిరంగంగా చెప్పారుగా

◆టీపీసీసీ అధికార ప్రతినిధి బస వేణుగోపాల్ యాదవ్

**కమ్మరపల్లి ఫిబ్రవరి 01(జనంసాక్షి)** తప్పు చేయనప్పుడు భయమెందుకు టిఆర్ఎస్ నాయకులకు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేసీఆర్ కూతురే బహిరంగంగా చెప్పారని టిపిసిసి అధికార ప్రతినిధి బస వేణుగోపాల్ యాదవ్ అన్నారు.ఆదివారం రోజున మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 400 మంది వ్యక్తిగత హక్కులకు భంగం కలిగిస్తూ ఫోన్ ట్యాపింగ్ చేసారని నాయకుల, వ్యాపారవేత్తలు ,సెలబ్రిటీలు అధికారుల ఫోన్ ట్యాపింగ్ చేశారని సాక్షాత్తు కేసీఆర్ కూతురే కవిత బహిరంగంగా చెబుతూ ఉంటే అలాంటిది ఏమీ లేదని కేటీఆర్ మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ చేసి ఉంటే రెండో మూడో చేశామని దానికి ఇంత పెద్ద రాద్ధాంతం ఏంటంటే సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్నీ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తూన్న ప్రజా పాలనే ధ్యేయంగా ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రిపై ఇలా అర్థం లేని విమర్శలు చేస్తూ అసత్య ప్రచారాలు చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు ఇకనైనా నిజానిజాలు తెలుసుకొని ప్రవర్తించాలని హితవు పలికారు.పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో వ్యవస్థలను సర్వనాశనం చేశారని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ రూపంలో వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వాళ్లు ఎంతటి వారైనా కాంగ్రెస్ ప్రభుత్వం వదిలిపెట్టబోదని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ గౌడ్ వార్డ్ మెంబర్స్ వేములవాడ జగదీష్, దాసరి రాకేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీత్ పాషా,నల్ల సాయికుమార్, కిషన్ గౌడ్,శేఖర్,చంద్రకాంత్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సమక్షంలో 30 మంది కాంగ్రెస్ లో చేరిక



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో 30 మంది కాంగ్రెస్ లో చేరారు. 31వ, 33వ డివిజన్‌లకు చెందిన సుమారు 30 మందికి పైగా ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న కాంగ్రెస్ పార్టీ పాలన, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలపై తీసుకుంటున్న నిర్ణయాలే పార్టీ బలోపేతానికి కారణమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని, ప్రతి కార్యకర్త ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై పూర్తి నమ్మకంతోనే పార్టీలో చేరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలును సన్మానించిన సర్పంచ్



**రామగిరి జనం సాక్షి :**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కొండు ప్రశాంతరాణి ఉపాధ్యాయురాలు గా పదవి విరమణ పొందగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. ఇటీవల జీవశాస్త్రము స్కూల్ అసిస్టెంట్ గా చందనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీఓఏ కొండు రవీందర్ రావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ కొప్పుల అనిత-రవీందర్ రావు, ఉపాధి ఏపీవో పల్లె మంజుల-తిరుమలరావు, పల్లె అమర, తదితరులు పాల్గొన్నారు.

## వాల్గొండ తండాలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**మల్లాపూర్, ఫిబ్రవరి01(జనంసాక్షి)**మండలం వాల్గొండ తండాలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధరంసోత్ సురేందర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ప్రతి మహిళకు చీర అందించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వాల్గొండ తండా ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయిక్ మాట్లాడుతూ... రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటివి మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నారని, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్గొండ ఉప సర్పంచ్ పనాస స్వామి, తండా వార్డు మెంబర్లు తిరుపతి, గుగ్లావత్ కమల, వీఓ అధ్యక్షురాలు దుబాక రాధ, విఓఏ బొర్రగల్ల శ్రీనివాస్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**మేడిపల్లి(జనంసాక్షి):**జగిత్యాల జిల్లా, మేడిపల్లి మండల కేంద్రంలోబీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ వేధింపులకు నిరసనగా బి ఆర్ ఎస్ శ్రేణులు మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.రాజకీయ వేధింపులపై కేసీఆర్ గారిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం తప్పుడు కేసులు, విచారణల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తోందని నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాధాలు చేస్తూ, "ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతోంది.మకిలి దాసు సర్పంచ్, దేశవేని అర్జున్,ఆన్సర్, అజీమ్, హైమద్ లు నిరసన లో పాల్గొన్నారు.



## యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



**శంకరపట్నం పిబ్రవరి 01(జనం సాక్షి):** శంకరపట్నం మండలం మెట్టుపల్లికి చెందిన జక్కుల శ్రీనివాస్ యాదవ్ ను యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా తోట శివ కుమార్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్ యాదవ్ ప్రకటించారు. యాదవుల సంక్షేమానికి సంఘ అభివృద్ధికి పాటుపడతానని జక్కుల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. తనపై నమ్మకంతో యాదవ చైతన్య వేదిక యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఐలేష్ యాదవ్ కు శివ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా విజయ్



**ముత్తారం ఫిబ్రవరి 01(జనంసాక్షి)** పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి ఆధ్వర్యంలో ఆదివారం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా కొల విజయ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.జనరల్ సెక్రెటరీ గా మల్యాల రాజయ్య ను ఎన్నుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుల పనిచేసి ముత్తారం మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవడంలో కాంగ్రెస్ నాయకులు ముందు వరుసలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపాముల శంకర్, బచ్చం రావు, నూనెటి కృష్ణ,రాములు, బాలసాని రాజు,గాధం తోపాటు తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దాహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**చిగురుమామిడి ఫిబ్రవరి1 (జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా సిట్ కు విచారణకు హాజరుకావాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును నిబంధనలకు విరుద్ధంగా పిలిచి అవమానపరిచినందుకు నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు సీఎం రేవంత్ రెడ్డి 420హామిలతో గద్దెనెక్కి రైతుబంధు,మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మితోపాటు తులం బంగారం మర్చిపోయి ఎలక్షన్స్ రాగానే ప్రతిపక్ష నాయకులను సిట్ విచారణ పేరుతో పిలిచి ప్రతిపక్ష పార్టీ నాయకులపై చూపే శ్రద్ధ డెవలప్మెంట్ పై చూడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడా అంజయ్య, మాజీసింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,పార్టీ మండల ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ సన్నిల్ల వెంకటేశం,సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్,ఒంటెల కిషన్ రెడ్డి ,బోయిని రమేష్ ,ఉప సర్పంచ్ లు కాశబోయిన విజయలక్ష్మి రాజుయాదవ్,మెడబోయిన రాజు,మాజీ వైస్ఎంపీపీ బేతి రాజి రెడ్డి,మాజీ మండలాధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాష ,గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి వేణు,వార్డ్ మెంబర్స్ పెనుకుల శ్రీనివాస్,చెరుకు సమ్మయ్య, ఆగయ్య, నాయకులు చెరుకు సంజీవ్,పెనుకుల గోపగోని శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## చల్లూర్ లో నూతన ఏఎఫ్ సారీ సెంటర్ షాప్ ప్రారంభం



**వీణవంక ఫిబ్రవరి 1 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో ఏ ఎఫ్ సారీ కలెక్షన్ పేరుతో నూతన బట్టల షాపును ఆదివారం షాప్ యజమాని ఎండి ఫయా జోద్దీన్, జమ్మికుంట మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు లతో కలిసి రిబ్బన్ కట్ చేసి సారీ కలెక్షన్ షాప్ ను ప్రారంభించారు. అనంతరం నూతన నిర్మించిన షాప్ లో చల్లూరు మజీద్ మత గురువులు హాఫీజ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎండి పసియోద్దీన్ తోపాటు గ్రామస్తులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం దిష్టి బొమ్మ దగ్ధం



**వీణవంక ఫిబ్రవరి 1(జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను సిట్ విచారణను నిరసిస్తూ ఆదివారం వీణవంక మండలంలోని చల్లూర్ గ్రామంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ వాల బాల కిషన్ రావు,దేశయపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి,మండల కేంద్రములో సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యములో,వల్భాపూర్ గ్రామంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కామిడి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండలనేతలు ఆందోళనకు కరీంనగర్ జమ్మికుంట,ప్రధాన రహదారిపై ధర్నా రాస్తా రోకో నిర్వహించారు.దీంతో ప్రధాన రహదారిలో గంటసేపు వాహనాలు రాకపోకలు నిలిచి పోయాయి. అనంతరం దేశాయిపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ బాలకిషన్ రావు,మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి,లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఎలక్షన్ లో ప్రజలకిచ్చిన హామీలైనా మహిళ లకు పెన్షన్లు,పెన్షన్ల పెంపు,షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం,రైతు భరోసా లాంటి మరిన్ని పథకాలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.కావాలనే ఉద్దేశ పూర్వకంగా బిఆర్ఎస్ పార్టీనీ నిర్వీర్యం చేయాలనే ఉద్దేశ్యముతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా కేసులు నమోదు చేస్తున్నాడని ఆరోపించారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ సంపత్ రెడ్డి,మాజీ సర్పంచ్ పొదిల జ్యోతి రమేష్,ఉప సర్పంచ్ ఎండి పసియోద్దీన్,మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ తాండ్ర శంకర్,ఉప సర్పంచ్ లు తాళ్ళపల్లి మహేష్,జక్కు నారాయణ,తోపాటు ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

**శంకరపట్నం పిబ్రవరి 01 (జనంసాక్షి):**

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కి సిట్ ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు ఆదివారం నిరసన చేపట్టారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేస్తు రోడుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా!!

❑ యువతకు ఒక్క అవకాశం ఇవ్వండి!! ❑ ఆరో వార్డులో భాకం సాయికిరణ్ ఇంటింటా ప్రచారం!!!
❑ అనుచరులతో సుభాష్ నగర్ లో ఇంటింటా ప్రచారం ❑ ఆరవ వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతా!!!
❑ ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్నా!!!

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 01 (జనంసాక్షి) :**

రానున్న మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో ఆరోవ వార్డు నుండి తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని యువనేత ఆరవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బాకం సాయికిరణ్ ఆదివారం సుభాష్ నగర్ లో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాకం సాయి కిరణ్ మాట్లాడుతూ ఆరోవ వార్డు సమస్యలు తనకు తెలుసునని యువకుడినైనా తనకు అవకాశం కల్పిస్తే ఆరవ వార్డును సుందరంగా తీర్చి దిద్దుతానని అన్నారు. పదవిపై వ్యామోహంతో ఎన్నికల్లో కౌన్సిలర్ గా నిలబడటం లేదని గొప్ప ఆశయంతో మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఆరవ వార్డు ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటాను అని భాగం సాయికిరణ్ స్పష్టం చేశారు. ఆరవ వార్డు సుభాష్ నగర్ లో సిసి రోడ్లు డ్రైనేజీలు నిరంతర మంచినీటి సరఫరా పారిశుధ్యం, వీధి దీపాలతో పాటు వార్డులో కనీస సౌకర్యాలు కల్పిస్తానని, అవసరం అయితే తన సొంత డబ్బులు వెచ్చించి అభివృద్ధి చేసి చూపిస్తానని



ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్న యువతకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆరవ వార్డు అన్ని వర్గాల ప్రజలను బాకం సాయి కిరణ్,కోరారు.పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తానని అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ పూర్తి చేయటానికి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అంతేకాకుండా నిరుపేద ఎస్సీలకు ఆడపిల్లల వివాహాలకు, చదువులకు, ఆర్థిక [illegible] అందజేస్తానన్నారు.ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని భాకం సాయి కిరణ్ హామీ ఇచ్చారు. యువకుడిగా మీ ముందుకు వస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే కౌన్సిలర్ పదవికి న్యాయం చేస్తానని భాకం సాయికిరణ్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి కిరణ్, ఆరెపల్లి మున్ను, ఆరేపల్లిసోహన్ రాజు, కోట రాకేష్, మామిడిపల్లి శ్రీకాంత్ , కొండ్ర ప్రణయ్,తో పాటు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల స్పోర్ట్స్ మీట్

**నిజామాబాద్, ఫిబ్రవరి 1 ( జనంసాక్షి):**




నిజామాబాద్ నాగారం స్టేడియంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకుడు బి.ఎన్.రావు జ్ఞాపకార్థం శనివారం జోన్ టెన్ విద్యాసంస్థల స్పోర్ట్ మీట్ వైభవంగా జరిగింది. నిర్మల్ అదిలాబాద్ బాన్సువాడ నిజామాబాద్ ఆర్మూర్ శ్రీ చైతన్య విద్యార్థిని విద్యార్థులు చెస్,క్యారమ్స్, వాలీబాల్,త్రో బాల్,కబడ్డీ,కోకో,రన్నింగ్ మొదలైన విభాగాల్లో పోటీపడ్డారు.త్రో బాల్, క్యారమ్స్ జూనియర్స్ సీనియర్స్ విభాగాల్లో ఆర్మూర్ శ్రీ చైతన్య విద్యార్థులు విజయం సాధించారు.ఈ కార్యక్రమాన్ని ఏడవ బెటాలియన్ కమాండెంట్ పి సత్యనారాయణ ప్రారంభించగా ముగింపు వేడుకలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి పాల్గొని బహుమతుల ప్రధానం చేశారు. ఉత్సాహభరితంగా సాగిన పోటీల్లో జోన్ టెన్ ఎంజీఎం మైపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,డిఎం ఎస్ఎస్ రెడ్డి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

❑ బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి ❑ నారాయణరావు పల్లి లో బీజేపీలో భారీ చేరికలు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 01(జనంసాక్షి) :**

మండలం లోని నారాయణరావుపల్లి గ్రామంలోని శివాజీసేన యూత్ క్లబ్ సభ్యులు నరేంద్రమోది సంక్షేమపథకాలకు ఆకర్షితులై బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో 70మంది యువకులు చేరడం జరిగింది, వీరందరికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోదీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమపతకాలకు ఆకార్షితులై ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారని రాబోయేమున్సిపల్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతామని,ఎన్నికలు ఎప్పుడు వచ్చేనా గెలిచేది బీజేపీ పార్టీనని, 2029 ఎన్నికలలో తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తుందని తెలిపారు.పార్టీలో చేరినవారు,తాళ్ల నగేష్, పురాణం వినోద్, తూరపాటి అంజి, కోళ్ల తిరుపతి, పోతుగంటి నారాయణ, కళ్లెం రాజు,గంధం కుమార్, గంధం జగన్ లతో పాటు 70మంది పార్టీలో చేరినారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బీజేవైఎం జిల్లా నాయకులు పొన్నం మనికాంత్,వార్డు సభ్యులు గుర్రం రమేష్,గుర్రం ప్రభాకర్,చెల్కలా శ్రీనివాస్ రెడ్డి,కొమ్ము శ్రీనివాస్,సురేందర్, శివసాయి,సందీప్ లు పాల్గొన్నారు.





# మంచరామి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహణ

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 01 (జనంసాక్షి) :**



మంచరామి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా సుల్తానాబాద్ మండల పశువైద్యాధికారులు హైదరాబాద్ నుంచి శిక్షణ పొందుతున్న పశువైద్య అధికారులు పాల్గొని సేవలందించారు.శిబిరంలో పశువులకు అవసరమైన వివిధ రకాల టీకాలు వేయడంతో పాటు, గ్రామాలలో వైరస్ సోకిన కుక్కలకు గోలీలు వేసి చికిత్స అందించడం జరిగింది. దీని ద్వారా పశువులు కుక్కలు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన వైద్య సేవలు అందించబడ్డాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి ఉప్పు లక్ష్మి తిరుపతి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిరంతర అభివృద్ధి మా లక్ష్యం

నాలుగు కోట్లతో నూతన భవనాన్ని నిర్మాణం చేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 2020 పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డ్ కౌన్సిలర్లను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రకటించారు. ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈర్ల స్వరూప ,రెండవ వార్డు గాజుల రాజమల్లు ,మూడవ వార్డు మహమ్మద్ నిషాద్ ,నాలుగవ వార్డు బిరుదు రాధాకృష్ణ ,ఐదవ వార్డు గరిగే శోభారాణి ,ఆరవ వార్డు బాకం సాయికిరణ్ ,ఏడవ వార్డు వరప్రదీప్ ,9వ వార్డు తోర్రికొండ ప్రభాకర్ ,పదవ వార్డు అంతటి పుష్పలత ,11వ వార్డు కల్వల అంజలి ,12వ వార్డు దున్నపోతుల లలిత ,13వ వార్డు సిద్ధ తిరుపతి, 14 వ వార్డు వేగోళం పద్మ ,15వ వార్డు గాదాసు మంజులను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు ,మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్ ,వేగోళం అబ్బయ్య గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్లూ బెల్స్ హై స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**పిట్లం ఫిబ్రవరి 01(జనంసాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని బ్లూ బెల్స్ హై స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం రోజున ఎంతో ఘనంగా జరిగాయి. గౌరవ అతిథిగా జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య మహా పీఠాధిశ్వరులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వామిజీ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని క్రమశిక్షణతో పెంచాలని సూచించారు. బ్లూ బెల్స్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టడంలో భాగంగా ఉపాధ్యాయులు తీసుకునే చర్యల విషయంలో తల్లిదండ్రులు సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు. ఈ పాఠశాలల్లో తన కుమారుడితో పాటు చదువుకున్న అనేకమంది విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానాలలో ఉన్నారని ఇందుకు కారణం ఈ పాఠశాలల్లో



పిల్లలకు అంకిత భావంతో విద్యా బోధన చేయటమన్నారు. చక్కటి విద్యా బోధనను అందిస్తున్న బ్లూ బెల్స్ హై స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు వీక్షకులందరికీ ఎంతోగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మనోజ్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంఈఓ దేవి సింగ్, పిట్లం సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ అవేజ్ బేగ్, జగదాంబ తండా సర్పంచ్ హేమ సింగ్ పలు గ్రామాల సర్పంచులు మరియు అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో 26 వార్డుల్లో ఏఐఎఫ్ బి అభ్యర్థులు పోటీ

### మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్

**పెద్దపల్లి,ఫిబ్రవరి 01(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ బరిలో 36 వార్డులకు గాను 26 వార్డుల్లో తమ పార్టీ అభ్యర్థులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున బరిలో నిలుస్తున్నట్లు పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి బండారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పెద్దపల్లి ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏ ఐ ఎఫ్ బీ పార్టీ తరుపున సింహం గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ ఫారాలు



అందించామని పేర్కొన్నారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అధికార, ప్రతిపక్ష కాంగ్రెస్,బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయవద్దని, తమ పార్టీ అభ్యర్థులకు మద్దతివ్వాలని కోరారు. సమావేశంలో కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ప్రదీప్,ఆరవ వార్డు అభ్యర్థి బాకం సాయి కిరణ్ను గెలిపించండి

### ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 01(జనంసాక్షి) :**
ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వరప్రదీప్ ఆరవ వార్డు,బాకం సాయి కిరణ్,చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు. ఏడవ వార్డులో సాయంత్రం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో



అభివృద్ధి చేసేందుకు 20 కోట్ల నిధులు ఇప్పటికే అభివృద్ధి జరిగిందని యాదవ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఏడో వార్డులో సమస్యలేని వార్డుగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, వరప్రసాద్ గాజుల రాజమల్లు బాకం సాయికిరణ్ తో పాటు ఉట్ల రమ తదితరులు పాల్గొన్నారు. యాదవ్ నగర్ కాలనీకి సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఇంటి నంబర్లు ఇస్తానని తెలిపారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న విస్లావత్ బన్నీ మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1(జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో రుక్కవ్వ 48 కు ఆపరేషన్ నిమిత్తమే ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడం తో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన విస్లావత్ బన్నీ మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు వివిధ వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్నామని, ప్రతిరోజు 10 నుండి 20 యూనిట్ల రక్తాన్ని అందజేస్తు న్నామని, సకాలంలో రక్తం అందకపోతే ప్రాణాలు పోయే పరిస్థితులు ఉంటా యని అన్నారు. మానవ జీవితానికి సార్ధకత సేవా సేవా మార్గమే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు ఎరిగి ఆపదలో ఉన్న వారికి సహకరించాలని



అన్నారు. రక్తదాత విస్లావత్ బన్నీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అధికార లాంఛనాలతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య అంత్యక్రియలు

### శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, పోచారం, ఎక్సైజ్ శాఖ కార్యదర్శి, కలెక్టర్, సీ.పీ

**నిజామాబాద్ బ్యూరో,జనంసాక్షి ఫిబ్రవరి 01 :**
విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమారి గాజుల సౌమ్య(24) అంత్యక్రియలను ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార లాంఛనాలతో ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన సౌమ్య పార్థివదేహం ఆదివారం సాయంత్రం 4.00 గంటల సమయానికి ఆమె స్వస్థలమైన నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రానికి చేరుకుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఖురేషి, డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మినారాయణ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సౌమ్య మృత దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా కల్పించారు. విధి నిర్వహణలో సౌమ్య కనబర్చిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని శ్లాఘించారు. ఎంతో భవిష్యత్తు కలిగిన సౌమ్య చిన్న వయసులో అసువులు బాసిందని, ఈ సంఘటన యావత్ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. వీర మరణం పొందిన సౌమ్య బలిదానం వృధా కానివ్వమని, ఆమె మృతికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్ గ్రేషియా అందించడంతో పాటు, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని ప్రకటించారు. అదేవిధంగా ఆమె కుటుంబానికి పూర్తి జీతభత్యాలతో కూడిన పెన్షన్ అందిస్తామన్నారు. భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని, ఎక్సైజ్ సిబ్బందికి కూడా ఆయుధాలు కేటాయించే అంశాన్ని



పరిశీలిస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. విధి నిర్వహణలో ఉన్న వారిపై భవిష్యత్తులో ఎవరు కూడా ఈ తరహా దాడులు చేసేందుకు భయపడేలా అవసరమైతే మరింత కఠిన చట్టాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. యువతను నిర్వీర్యం చేసే గంజాయి వంటి మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రాష్ట్ర పొలిమేరల వరకు తరిమికొట్టేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ఇందులో భాగంగానే గంజాయి స్మగ్లర్లను పట్టుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం ఆవేదన కలిగించిందని అన్నారు. కాగా, పోలీసు లాంఛనాలతో సౌమ్యకు తుది వీడ్కోలు పలుకగా, ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు సౌమ్య అమర్ హై అని దారి పొడుగునా నినాదాలు చేస్తూ విషణ్ణవదనాలతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సౌమ్య మృతితో మోస్రా గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.